క్లుప్తంగా

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



తిరుమలగిరిలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేల్

తిరుమలగిరి : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో పత్తి కొనుగోలు కేంద్రాలను తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ సోమవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. పత్తిలో 8% నుంచి 12% లోపు తేమ ఉండే విధంగా తీసుకురావాలని సూచించారు. దళారులకు పత్తి అమ్మి నష్టపోకుండా ప్రభుత్వ మద్దతు ధర రూ.7521 పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం ఈఈఐ ఇన్‌చార్జ్ బైలాల్ గిరీష్, మార్కెట్ కార్యదర్శి డి. శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్స్ సంఘం ఉపాధ్యక్షుడిగా యాదగిరి



తిరుమలగిరి : తెలంగాణ ఫొటో, వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన వంగూరి యాదగిరిని మంగళవారం నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కే.హుస్సేన్, ప్రధాన కార్యదర్శి రవి, కోశాధికారి మాధవరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

9న ఐఏఎల్ మహాసభ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సూర్యాపేట బార్ అసోసియేషన్ సభ్యులు

చివ్వెంల : సూర్యాపేట పట్టణంలోని జేకే రెసిడెన్సీలో ఈనెల 9వ తేదీన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ద్వితీయ మహాసభ నిర్వహించనున్నట్లు సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం సూర్యాపేట బార్ అసోసియేషన్ హాల్‌లో మహాసభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. న్యాయవాదుల సమస్యలను పరిష్కరించే కార్యక్రమాలతో పాటు నూతన చట్టాలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అడ్వకేట్ మ్యూచువల్ ఎయిడ్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు గుడిపురి వెంకటేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి డపుకు మల్లయ్య, పీపీ నాతి సవీందర్ కుమార్, న్యాయవాదులు తోగటి మురళి, బాగాల నర్సింహ, పాపారావు, డాకా శ్రీనివాస్ నాయుడు, జిలకర్ర చంద్రమౌళి, ధరావతు వీరేష్ నాయక్, గూడూరు శ్రీనివాస్, రౌతు శ్రీనివాస్, ఎడిండ్ల అశోక్, టి.రమేష్, అనంతుల సందీప్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

టీఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్‌గా శ్రీనివాస్



నియామకపత్రం ఇస్తున్న బాలరాజుమాదిగ

అర్వపల్లి : టీఎమ్మార్పీ ఎస్ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా కొమ్మాల గ్రామానికి చెందిన గంగదెరి శ్రీనివాస్ నియమితులయ్యారు. మంగళవారం అర్వపల్లిలో జరిగిన టీఎమ్మార్పీఎస్ సమావేశంలో శ్రీనివాస్‌కు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా, అదే గ్రామానికి చెందిన సూరారపు సైదులుకు మండల అధ్యక్షుడిగా నియామకపత్రాలను అందజేశారు. టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సిర్సనోళ్ల బాలరాజు మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాషపంగు సత్యంమాదిగ, జిల్లా అధ్యక్షుడు కత్తి ఉపేందర్ మాదిగ చేతుల మీదుగా వారు నియామకపత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు యడవెల్లి నాగేందర్, మండల నాయకులు బోయిళ్ల తిరుమలేష్, మాగి పరమేష్, ఆకారపు శ్రీను, పడిశాల సైదులు, దేవరకొండ నర్సయ్య, సూరారపు లాలు, ఇటికాల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

అర్వపల్లి : తిమ్మాపురం గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ సర్పంచ్ ఇందుర్తి రాఘవరెడ్డి 20వ వర్ధంతిని గ్రామంలో మంగళవారం నిర్వహించారు. రాఘవరెడ్డి విగ్రహానికి కుటుంబ సభ్యులు, సీపీఎం నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో రాఘవరెడ్డి సతీమణి మణెమ్మ, మనవడు గంట శరత్‌చంద్రారెడ్డి, కూతురు రజిత, సీపీఎం నాయకులు ఎల్లంల అవిలయ్య, బొల్లం జానయ్య, నక్కల యల్లయ్య, బాలమల్లు, మద్ది రాజయ్య, బండి యాదయ్య, కదారి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

● నాగుల చవితి



తుంగతుర్తిలో పూజలు చేస్తున్న భక్తులు



సూర్యాపేటలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు



అర్వపల్లిలో..



నూతనకల్ : గుండ్లసింగారంలో..

అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలు



భానుపురి : జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



ఆత్మకూర్(ఎస్) : నివాళులర్పిస్తున్న నాయకులు

భానుపురి : భూమి, భుక్తి, పేద ప్రజల విముక్తి కోసం చేసిన పోరాటంలో ప్రాణాలను అర్పించిన అమరుల స్ఫూర్తితో ఉద్యమాలు చేద్దామని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక, జిల్లా కమిటీ సభ్యుడు కారింగుల వెంకన్న పిలుపునిచ్చారు. అమరుల స్మారక వారోత్సవాల సందర్భంగా మంగళవారం పట్టణంలోని సుందరయ్య నగర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ నెల 9న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్ వద్ద నిర్వహించే అమరవీరుల సంస్మరణ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు జక్కుల శేషగిరి, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు మారసాని చంద్రకళ, మాస్‌లైన్ డివిజన్ నాయకులు సయ్యద్, భూక్యా రాంజీ, రేణుక, సంతోషిమాత, జయమ్మ, మేరమ్మ, సరస్వతి, మాలతి, యాకమ్మ, రాణమ్మ, ప్రదీప్, కమల, శ్రీరామ్, చిట్టి పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధనకు పాటుపడాలి

ఆత్మకూర్(ఎస్) : రాజ్యహింసకు వ్యతిరేకంగా సమసమాజ స్థాపన కోసం ప్రాణాలర్పించిన అమరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకుడు డేగల వెంకటకృష్ణ అన్నారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో అమరులకు నివాళులర్పించారు. కందగట్ల, బొప్పారం, రామన్నగూడెం గ్రామాల్లో అమరవీరుల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో పోరండ్ల దశరథ, చల్లా రవీందర్ రెడ్డి, దాసరి మన్సూర్, నర్ర శేషయ్య, బోయిన నాగయ్య, గుండ్ల వెంకన్న, ముత్తిలింగయ్య మల్లయ్య, కృష్ణ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు పంచడంలేదని భూమి ఆక్రమణ



పేదలు ఆక్రమించుకున్న భూమి

మద్దిరాల : ప్రభుత్వం ఇళ్ల స్థలాలు పంచడంలేదని పోలుమల్ల శివారులో 423 సర్వే నంబర్ భూమిని పలువురు పేదలు ఆక్రమించుకున్నారు. మంగళవారం తాత్కాలికంగా చీరలతో స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పేదలకు చెందాల్సిన భూమిని గత 40ఏళ్లుగా ప్రభుత్వాలు పంపిణీ చేయడంలేదని అన్నారు. అయితే కొంతమంది ఆ భూమిని అక్రమంగా పట్టా చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారని, అందుకే తాత్కాలికంగా స్థావరాలను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటైనా ఆ భూమిని ప్రభుత్వం పేదలకు పంచాలని కోరారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అమీన్‌సింగ్‌ను వివరణ కోరగా.. స్థలానికి మరోసారి సర్వే చేస్తామని, ప్రభుత్వ స్థలం అవునా, కాదా అని నిర్ధారిస్తామని తెలిపారు. భూమి సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎస్ఐ వీరన్నను వివరణ కోరగా.. స్థలం ఆక్రమించుకున్నట్లు తమ దృష్టికి రావడంతో అక్కడి వెళ్లి వారిని అడ్డుకున్నట్లు తెలిపారు.

యువతను మత్తు పదార్థాల బారిన పడనివ్వొద్దు

నాగారం : యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పించాలని మండల వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ అన్నారు. మత్తు పదార్థాల నిషేధంపై మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో ఎక్కువగా యువత, పిల్లలు మత్తు పదార్థాల బారిన పడి అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా ఆశ కార్యకర్తలు వారికి, వారి తల్లిదండ్రులుకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల నిషేధం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈఓ మాలోతు బిచ్చునాయక్, హెచ్‌ఈ విమల, పీహెచ్‌ఎన్ అరుణకుమార్, సూపర్‌వైజర్ రామచంద్రు, వినోద, ఏఎన్‌ఎంలు, ఆశలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ



విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులు

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం తొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు హంసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్కూల్ బ్యాగులు, జామెట్రీ బాక్సులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు వేముల వెంకటేశ్వర్లు, అభ్యుదయ కమిటీ సభ్యులు వెంకన్న, ప్రవీణ్, విప్లవకుమార్, రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు వీరన్న, వెంకటి, రఘుపతి, సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

9న సీపీఎం మహాసభలు

పెన్‌పహాడ్ : రాష్ట్ర ప్రభుత్వం ఐకేపీ సెంటర్లలో ధాన్యం కొనుగోళ్లను వెంటనే చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో 8వ మండల మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 9న లింగాల గ్రామంలో సీపీఎం మండల మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, వీరబోయిన రవి, సీనియర్ నాయకులు గుంజా వెంకటేశ్వర్లు, సీపీఎం కార్యదర్శి బుచ్చిరాములు, భిక్షం, శేఖర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

ఆత్మకూర్(ఎస్) : తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్‌ఎంల ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని మండల నాయకులు సల్వాది నిర్మల అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రెండవ ఏఎన్‌ఎంలుగా పని పనిచేస్తున్న వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. డిమాండ్ల సాధనకు ఈ నెల 17న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ప్రథమ మహాసభలో ఏఎన్‌ఎంలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.వెంకటరమణ, వి.రేణుక, రాములమ్మ, సంధ్య, అన్నపూర్ణ, ధనమ్మ, అరుణ, నాగమణి పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడిన వారికి పరామర్శ

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన బూర్గుల రాంబాబు ఆయన భార్య రజిత దంపతులు ఇద్దరు అర్వపల్లిలో మూడు రోజుల కిందట జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో వారిని మంగళవారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, ఆల్ ఇండియా కబడ్డీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నున్న యాదగిరి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

నాగారం : సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ ఎం.ఐలయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రజలకు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ లాటరీలు, బహుమతులు గెలిచారని వచ్చే ఫోన్‌కాల్స్‌ను నమ్మవద్దని సూచించారు. సైబర్ నేరాల వల్ల అనేక మంది మోసపోయి తమ డబ్బులు పోగొట్టుకుంటున్నారని అన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, ఏటీఎం నంబర్లు, ఓటీపీ తదితర వివరాలను బహిర్గతం చేయవద్దని అన్నారు. చెడు వ్యసనాల బారిన పడొద్దని యువతకు సూచించారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ముందు జాగ్రత్తలతో వ్యాధులను అరికట్టవచ్చు

పెన్‌పహాడ్ : రైతులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి పశువుల్లో గాలికుంటు వ్యాధిని అరికట్టవచ్చని సూర్యాపేట ఏడీ వెంకన్న, నల్లగొండ ఈఓ రాజశేఖర్ అన్నారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం దూపహాడ్ గ్రామంలో పశు గర్భస్థ వ్యాధి చికిత్స శిబిరం, కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడల ప్రదర్శన, గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పెన్‌పహాడ్ పశు వైద్యాధికారి అనంతుల వెంకన్న, అనంతారం పశు వైద్యాధికారి యర్రంశెట్టి కిరణ్‌కుమార్, పొనుగోడు పశువైద్యాధికారి శ్రీకాంత్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ లింగయ్య, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

క్రీడల్లో ఉత్తమ ప్రతిభ

సూర్యాపేట : సూర్యాపేట జిల్లాలో నిర్వహించిన అండర్ 14, అండర్ 17 ఖోఖో పోటీల్లో సూర్యాపేట పరిధి రాయినిగూడెం శివారులోని శాస్త్ర పాఠశాలకు చెందిన విద్యార్థులు డివిజన్ స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారని పాఠశాల చైర్మన్ మైనం చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విద్యార్థులు భానుతేజ, విక్రమ్‌లను అభినందించారు. విద్యార్థులు సూర్యాపేటలో నిర్వహించే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

నాగారం : వర్ధమానుకోటలో మంగళవారం విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందింది. వర్ధమానుకోటకు చెందిన ఆకుల నాగయ్య రోజు మాదిరిగానే తన పశువులను వ్యవసాయ క్షేత్రంలోకి మేతకు తోలుకెళ్లాడు. ఎద్దు మేత మేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తీగలకు తగిలింది. దీంతో విద్యుదాఘాతం ఏర్పడి ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది.

కార్యాలయాలకు భవనాలు నిర్మించాలని వినతి



హైదరాబాద్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసిన నాగారం గ్రామ కాంగ్రెస్ నాయకులు

నాగారం : నూతనంగా ఏర్పడిన నాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలను నిర్మించాలని కోరుతూ నాగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు జాజుల వీరయ్య మాట్లాడారు. త్వరలో ప్రారంభం కానున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి విడతలోనే నాగారం గ్రామానికి 100 ఇళ్లు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. దీంతో మంత్రి స్పందించి తప్పకుండా 100 ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, గ్రామ శాఖ అధ్యక్షుడు మంగదుడ్ల దశరథ, అనంతుల వెంకటయ్య, యాదగిరి, బాలగాని మురళి, అనంతుల మల్లయ్య, ఆవుల వెంకన్న ఉన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో విఫలం



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భానుపురి : నిర్మాణరంగ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోందని భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా లేబర్ అధికారి జగదీష్‌కు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతుల మల్లయ్య ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తక్షణమే పెండింగ్ క్లెయిమ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. వెల్ఫేర్ బోర్డు నిధులను దారి మళ్లించి ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కరిమల శేఖర్, మల్లెపాక నగేష్, ఒగ్గు సైదులు, ప్రభాకర్, మైసూర్‌అలీ, సోమయ్య, అబ్బాస్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నాయకుల విగ్రహాలకు రక్షణ కల్పించాలి



మాట్లాడుతున్న బచ్చు పురుషోత్తం

సూర్యాపేటటౌన్ : దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన జాతీయ నాయకుల విగ్రహాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని శ్రీవాసవీ సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బచ్చు పురుషోత్తం అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం రాత్రి హైదరాబాద్‌లోని ఓ ప్రాంతంలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు. ఒకవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ నాయకుల స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాలని ఆకాశమంత ఎత్తుకు విగ్రహాలు నెలకొల్పుతుండగా ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని తెలిపారు. ఇలాంటి చర్యలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు కొండ శ్రీనివాసరావు, నవిలిపురి నరేందర్, బచ్చు శ్రీనివాస్, వాసా చంద్రశేఖర్, సాతునూరి భిక్షం, కోటగిరి శ్రీనివాస్, ఉప్పలంచు కృష్ణ పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతుల నిరసన



పసునూర్‌లోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

నాగారం : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కాంటాలను వెంటనే ప్రారంభించాలని కోరుతూ పసునూర్ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద మంగళవారం రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. ప్రభుత్వం ఐకేపీలను ప్రారంభించి ధాన్యాన్ని తరలించేందుకు మిల్లులను కేటాయించకపోవడంతో కాంటాలు ప్రారంభం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చినా కాంటాలు కాకపోవడంతో గత 20 రోజులుగా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కొంత మంది రైతులు విసుగు చెంది తక్కువ ధరకు ధాన్యాన్ని దళారులకు విక్రయిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో రైతులు మల్లెపాక రవీందర్, పొదిల ప్రశాంత్, పత్తేపురం కాశీం, రెడ్డబోయిన లింగయ్య, కమటం విజయ్, నరాల నాగయ్య, పత్తేపురం కర్నాకర్, నల్లగంటి సోమయ్య, మల్లెపాక వెంకన్న, మామిడి సోమయ్య, వెంకన్న పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి



సూర్యాపేట : మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాస్



మద్దిరాల : ఆర్డర్ కాపీలను ఇస్తున్న తహసీల్దార్



పెన్‌పహాడ్ : మాట్లాడుతున్న తహసీల్దార్

సూర్యాపేట : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు పట్టణ ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఎన్యూమరేటర్లకు, సూపర్‌వైజర్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్వేలో భాగంగా ఇంటి వద్దకు వచ్చే ఎన్యూమరేటర్లకు సరైన సమాచారం అందించాలని పట్టణ ప్రజలను కోరారు. ఇప్పటివరకు గృహాలకు స్టిక్కరింగ్‌తోపాటుగా గృహ యజమానుల పేర్లు కూడా నమోదు చేసుకున్నట్లు పేర్కొన్నారు. 285 ఎన్యూమరేషన్ బ్లాక్‌లకు గాను 260మంది ఎన్యూమరేటర్లు, 30మంది సూపర్‌వైజర్‌లు విధుల్లో ఉండి 39,800 గృహాలను సర్వే చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఈఈ కిరణ్, డీలింగ్ అసిస్టెంట్ గోపారపు రాజు, మాస్టర్ ట్రైనర్ శ్రీధర్‌రెడ్డి, వార్డు అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేకు ఏర్పాట్లు పూర్తి

మద్దిరాల : నేటి నుంచి గ్రామాల్లో నిర్వహించే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ అమీన్‌సింగ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సర్వేకు వెళ్లే ఎన్యూమరేటర్లకు, సూపర్‌వైజర్లకు అవగాహన కల్పించారు. అనంతరం వారికి ఆర్డర్ కాపీలను అందజేసి మాట్లాడారు. సర్వే అధికారులకు సహకరించి తగిన సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, సిబ్బంది మల్సూర్, ఎంపీఓ, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

పెన్‌పహాడ్ : సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ లాలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదిక కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుటుంబ సమగ్ర సర్వే వివరాలను ఎన్యూమరేటర్లు ఎలాంటి తప్పిదాలు లేకుండా పొందుపర్చాలని ఆయన సూచించారు. అనంతరం 95మంది ఎన్యూమరేటర్లు, 11 మంది సూపర్‌వైజర్లకు ఆర్డర్ కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంజీవయ్య, ఎంఈఓ నకిరేకంటి రవి, ఏపీఎం అజయ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబాల గుర్తింపు ప్రక్రియ పూర్తి

అర్వపల్లి : కుటుంబ సర్వేలో భాగంగా జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా 17 గ్రామ పంచాయతీలలో ఎన్యూమరేటర్లు ఇంటింటికీ తిరిగి చేపడుతున్న కుటుంబాల గుర్తింపు కార్యక్రమం మంగళవారంతో పూర్తయింది. అన్ని గ్రామాల్లో 98 మంది ఎన్యూమరేటర్లు ఇంటింటికీ తిరిగి కుటుంబాలను గుర్తించి ఇళ్లకు స్టిక్కర్లు వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నెల 6 నుంచి ఇంటింటి సర్వే మొదలవుతుందని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తెలిపారు.

దాశరథి కృష్ణమాచార్యులుకు నివాళి



నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తుంగతుర్తి : మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు వర్ధంతిని తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాశరథి కృష్ణమాచార్యులు చిత్రపటానికి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. తన రచనల ద్వారా ఉద్యమ ప్రేరణనందించిన మహనీయుడు దాశరథి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, గునగంటి సంతోష్, దుర్గయ్య, శ్రీనివాస్, నాగమల్లు, వెంకన్న, మల్లేష్, సాయికిరణ్, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు తనిఖీ



చిన్నారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ

అర్వపల్లి : మండల పరిధిలోని పర్సాయపల్లి, జాజిరెడ్డిగూడెం, బొల్లంపల్లి తదితర గ్రామాల్లో మంగళవారం అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను ఎంపీడీఓ ఎం.సత్యనారాయణరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం పంపిణీపై తెలుసుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్రవంతి, టెక్నికల్ అసిస్టెంట్ దీపిక, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

డీటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

మద్దిరాల : డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) మండల నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా జి.రాములు, ఉపాధ్యక్షులుగా బి.శిల్ప, ఎండీ.అలీం, ఎస్.నగేష్, ప్రధాన కార్యదర్శిగా బి.వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా ఏ.విజయ్, పి.సురేష్, జి.శివప్రసాద్, ఏ.జ్వాల, జిల్లా కౌన్సిలర్‌లుగా ఆర్.లింగయ్య, కె.మధు, బి.శ్రీనివాస్, ఆడిట్ కమిటీ సభ్యులుగా ఏ.సురేష్, కె.శిరీష ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా రేపాక లింగయ్య, కె.మధు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీకమాస పూజలు



దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : కార్తీకమాస వేడుకల్లో భాగంగా నాల్గవ రోజు మంగళవారం అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. దేవాలయం ఎదుట ధ్వజస్తంభం వద్ద ఆకాశదీపం వెలిగించారు. నక్షత్ర హారతి కార్యక్రమం జరిపారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు. సహస్రనామార్చన, వాల్మీకి పూజ, విశేషార్చనలు, స్నపనతిరుమంజనం జరిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

సీపీఎం తుంగతుర్తి మండల కార్యదర్శిగా బుర్ర శ్రీనివాస్

తుంగతుర్తి : సీపీఎం మండల కార్యదర్శిగా అన్నారం గ్రామానికి చెందిన బుర్ర శ్రీనివాస్‌ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శివర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, చెరుకు యాకలక్ష్మి, పులుసు సత్యం, కందాల శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.